క్లుప్తంగా

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై బీజేపీ జెండా

ఆదిలాబాద్: ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పాయల్ శంకర్ గెలుపొందడంతో ఆదివారం బీజేపీ శ్రేణులు సంబురాలు జరుపుకొన్నారు. ఇందులో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై బీజేపీ జెండా ఎగరవేసి, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బీఆర్ఎస్ జెండా స్థానంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై బీజేపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి లోక ప్రవీణ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీకి పెరిగిన ఓట్లు

ఇచ్చోడ: బోథ్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో గతంలో కంటే బీఆర్ఎస్, బీజేపీలకు ఈసారి ఓట్లు పెరగగా.. కాంగ్రెస్ పార్టీకి భారీగా ఓట్లు తగ్గాయి. 2018 ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి రాథోడ్ బాపూరావుకు 60,967 ఓట్లు రాగా.. 2023 ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్‌కు 76,297 పోలయ్యాయి. గతంలో కంటే ఈసారి బీఆర్ఎస్‌కు 15,330 ఓట్లు పెరిగాయి. 2018 ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి మడావి రాజుకు 4,823 ఓట్లు రాగా, 2023 ఎన్నికలలో పోటీ చేసిన బీజేపీ అభ్యర్థి సోయం బాపూరావుకు 53,274 ఓట్లు వచ్చాయి. గతంలో కంటే ఈసారి 48,451 ఓట్లు అధికంగా వచ్చాయి. 2018 ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన సోయం బాపూరావుకు 54,328 ఓట్లు రాగా, 2023 ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆడే గజేందర్‌కు 32,426 ఓట్లు రాగా 21,902 ఓట్లు తగ్గాయి.

'శ్రీకాంతాచారి ఉద్యమానికి దారి చూపాడు'


నివాళులర్పిస్తున్న రచయితలు

ఆదిలాబాద్: తెలంగాణ మలిదశ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతాచారి ఉద్యమానికి దారి చూపాడని తెలంగాణ రచయితల వేదిక సభ్యులు బాలసాని నారాయణ గౌడ్ అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతచారి 14వ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాంతాచారి త్యాగం చిరస్మరణీయమన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రచయితల వేదిక సభ్యులు అల్లూరి భూమన్న, బ్రహ్మ శ్రీనివాస్, లింగయ్య, క్రాంతి కుమార్, సత్యనారాయణ, దేవిదాస్, రమేశ్, శశికాంత్, వరప్రసాద్ పాల్గొన్నారు.

టీవీలకే ప్రజలు పరిమితం


ఎన్నికల ఫలితాలను వీక్షిస్తున్న నాయకులు

తాంసి: అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు టీవీలకు, మొబైల్ ఫోన్లకు అతుక్కుపోయారు. ఎక్కడ ఎవరికీ అనుకూలంగా ఓట్లు పడ్డాయి అనుకుంటూ చర్చించుకున్నారు. గ్రామాల్లో యువత సైతం ఎన్నికలల్లో ఎవరూ విజయం సాధిస్తారని ఫోన్ల ద్వారా ఎప్పటికప్పుడు ఫలితాలను తెలుసుకున్నారు. బోథ్ నియోజకవర్గంలో ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రారంభం నుంచి ఉత్కంఠ భరితంగా సాగింది. బోథ్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్, బీజేపీ అభ్యర్థి సోయం బాపూరావుల మధ్య పోటీ హోరాహోరీగా సాగింది. ఎవరిని విజయం వరిస్తోందోనని ప్రజలు ఉత్కంఠగా ఎదురు చూశారు. చివరగా ఫలితాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్ 23 వేలకు పైగా ఓట్ల అధిక్యంతో గెలుపొందడంతో ఉత్కంఠకు తెర పడింది.

వాగు దాటితేనే ఇల్లు చేరేది!



కెరమెరి: మండలంలోని దేవాపూర్ గ్రామ పంచాయతీ పరిధి గోర్యాగూడ, కొలాంగూడ గ్రామాలకు వెళ్లేందుకు ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. ఆయా గ్రామాలకు చేరాలంటే వాగు దాటాల్సిన పరిస్థితి ఉంది. నిత్యం వాగులో నీరు ఉంటుండడంతో రాకపోకలకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఖట్టిగూడ గ్రామానికి అతి సమీపంలో ఈ వాగు ఉండగా మేత కోసం వెళ్లే పశువులు వాగు దాటి వెళ్లడం నిత్యకృత్యమైంది. ప్రస్తుతం వాగు ఎలాగోలా దాటుతున్నా వానాకాలంలో వారి కష్టాలు వర్ణనాతీతంగా ఉన్నాయి. వాగు ఉధృతి తక్కువగా ఉన్నప్పుడే వాగుపై వంతెన నిర్మించాలని మండలవాసులు కోరుతున్నారు.


కౌంటింగ్ కేంద్రం వద్ద బందోబస్తు


పోస్టల్ బ్యాలెట్ డబ్బాలు తీసుకొస్తున్న సిబ్బంది

కౌంటింగ్ కేంద్రం వద్ద సందడి

ఆసిఫాబాద్: ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఆదివారం జిల్లాకేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం వద్ద సందడి నెలకొంది. కౌంటింగ్ సాగుతున్నంత సేపు అభ్యర్థులతో పాటు ఆయా పార్టీల మద్దతుదారుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గెలిచిన అభ్యర్థులకు ఎన్నికల అధికారులు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కౌంటింగ్ కేంద్రం వద్దపోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



పోస్టల్ బ్యాలెట్ లెక్కిస్తున్న సిబ్బంది


సంతకం చేస్తున్న కోవ లక్ష్మి


విజయ సంకేతంతో పాల్వాయి హరీశ్‌బాబు

గ్రామాల్లో బీఆర్ఎస్ సంబరాలు


ఆసిఫాబాద్‌రూరల్: సంబరాలు చేసుకుంటున్న నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్: ఆసిఫాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి 23,110 ఓట్ల అధిక్యంతో ఆదివారం గెలుపొందడంతో మండలంలోని బాబాపూర్, మోతుగూడ, వావుదాంతో పాటు అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు టపాసులు పేల్చుతూ, మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్నారు.

కోవ లక్ష్మి గెలుపుపై సంబరాలు

కెరమెరి: ఆదివారం వెలువడిన శాసనసభ ఎన్నికల ఫలితాల్లో ఆసిఫాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి గెలుపొందడంతో మండలంలోని వివిధ గ్రామాల్లో సంబరాలు జరుపుకున్నారు. మండలంలోని కొఠారి గ్రామం నుంచి కెరమెరి వరకు ఉన్న అన్ని గ్రామాల్లో ఉత్సవాలు నిర్వహించారు. కెరమెరిలో బ్యాండ్‌బాజాలు వాయించారు. నృత్యాలు చేశారు. టపాకాయలు పేల్చారు. వైస్‌ఎంపీపీ అబ్దుల్ కలాంతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

రెబ్బెన: ఆసిఫాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి భారీ మెజార్టీతో విజయం సాధించంతో ఆదివారం మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు. గోలేటి టౌన్‌షిప్, రెబ్బెన మండల కేంద్రంతో పాటు నంబాల, గంగాపూర్, లక్ష్మీపూర్, తుంగెడ, తక్కళ్లపల్లి గ్రామాల్లో పార్టీ నాయకులు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. నియోజకవర్గ ప్రజలు మరోసారి బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలిచారని పార్టీ మండల అధ్యక్షుడు పోటు శ్రీధర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలే పార్టీకి విజయాన్ని అందించాయన్నారు. గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతో సాధ్యమైందని, కోవ లక్ష్మి నాయకత్వంలో నియోజకవర్గం మరింతగా అభివృద్ధి చెందుతుందన్నారు. కోవ లక్ష్మికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, మాజీ ఏరియా ఉపాధ్యక్షుడు సదాశివ్, కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రకాశ్‌రావు, నాయకులు సాంబగౌడ్, నరేందర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.


కెరమెరి: నృత్యం చేస్తున్న కార్యకర్తలు


ఆసిఫాబాద్: ర్యాలీలో పాల్గొన్న కోవ లక్ష్మి


గోలేటిలో టపాసులు కాల్చుతున్న బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు

కౌంటింగ్ కేంద్రం వద్ద బందోబస్తు

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం వద్ద ఆదివారం పోలీసులు భారీ బందోబస్తు చర్యలు చేపట్టారు. ఎస్పీ సురేశ్‌కుమార్ ఆధ్వర్యంలో మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. కేంద్రంలోకి వెళ్లే ప్రతి ఒక్కరినీ తనిఖీ చేయగా, కలెక్టర్ హేమంత్ బోర్కడేను సైతం పూర్తిగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి పంపించారు. అదనపు ఎస్పీ అచ్చేశ్వర్‌రావు, డీఎస్పీలు వెంకటరమణ, కరుణాకర్ తోపాటు సీఐలు, ఎస్సైలు ఈ బందోబస్తులో పాల్గొన్నారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.


కలెక్టర్‌ను తనిఖీ చేస్తున్న పోలీసులు

జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ర్యాలీ..


ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆసిఫాబాద్: బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి విజయం సాధించడంతో ఆదివారం జిల్లా కేంద్రంలో ఆ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు జరుపుకొన్నారు. పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. జిల్లా కేంద్రంలోని కౌంటింగ్ కేంద్రం నుంచి కోవ లక్ష్మి నివాసం వరకు డీజే బ్యాండ్ మేళాతో ర్యాలీ నిర్వహించారు. అలాగే సిర్పూర్ ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థి పాల్వాయి హరీశ్‌బాబు విజయం సాధించడంతో జిల్లా కేంద్రంలో ఆ పార్టీ శ్రేణులు భారీగా టపాసులు పేల్చి సంబురాలు చేసుకున్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు


దహెగాం: సంబరాల్లో నాయకులు

దహెగాం: సిర్పూర్(టి) నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పాల్వాయి హరీశ్‌బాబు గెలుపొందడంతో మండల బీజేపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని పలువురు పేర్కొన్నారు. యువకులు పెద్దఎత్తున మార్కెట్ ఏరియాకు చేరుకొని జై బీజేపీ.. జై పాల్వాయి నినాదాలు చేశారు. బాణసంచాలు కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు.

బెజ్జూర్: సిర్పూర్ బీజేపీ అభ్యర్థి డాక్టర్ పాల్వాయి హరీశ్‌బాబు ఎమ్మెల్యేగా గెలుపొందిన సందర్భంగా ఆ పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు బాణాసంచాలు పేల్చి సంబరాల్లో మునిగితేలారు. పరస్పరం మిఠాయిలు తినిపించుకున్నారు.

సిర్పూర్(టి)/కౌటాల: సిర్పూర్(టి) నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం సిర్పూర్(టి), కౌటాల మండలాల్లో బీజేపీ నాయకులు జోరుగా సంబరాలు జరుపుకున్నారు. సిర్పూర్(టి) మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలోని చౌరస్తా వద్ద మండల నాయకులు, కార్యకర్తలు టపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కౌటాల మండల కేంద్రంలో బీజేపీ నాయకులు టపాకాయలు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.


బెజ్జూర్‌లో..


కాగజ్‌నగర్‌టౌన్: సంబరాల్లో బీజేపీ నాయకులు

ఉత్కంఠ భరితంగా ఓట్ల లెక్కింపు

ఆసిఫాబాద్: జిల్లాలోని ఆసిఫాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కోవ లక్ష్మి, సిర్పూర్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి పాల్వాయి హరీశ్‌బాబు విజయం సాధించారు. కౌంటింగ్ మొదలైనప్పటి నుంచి వీరు స్పష్టమైన ఆధిక్యం సాధిస్తూ వచ్చారు. కోవ లక్ష్మి తొమ్మిదో రౌండ్ ముగిసేసరికే పది వేల మెజార్టీని దాటారు. సిర్పూర్ నియోజకవర్గంలో కొంత ఉత్కంఠ కొనసాగింది. మొదటి రౌండ్‌లోనే ఆధిక్యం సాధించిన పాల్వాయి హరీశ్‌బాబు మధ్య కొంత మెజార్టీ తగ్గినా విజయం సాధించారు. రౌండ్ల వారీగా ప్రధాన పార్టీలకు వచ్చిన ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి.

ఆసిఫాబాద్ నియోజకవర్గం

రౌండ్	బీఆర్ఎస్	కాంగ్రెస్	బీజేపీ	స్వతంత్ర	ఓవరాల్ మెజార్టీ
01	3332	2553	383	1223	779
02	3160	2703	230	1084	1236
03	3718	2534	338	1142	1184
04	4383	1643	252	1169	5160
05	4747	2871	263	1043	7036
06	3171	1974	205	1094	8233
07	3516	3219	159	628	8530
08	4446	3939	366	299	9037
09	4913	339	074	1062	13611
10	3331	1514	160	1141	15428
11	3836	2570	280	686	16694
12	3829	1408	138	1190	19115
13	3054	2029	245	463	20140
14	4246	3717	704	203	20669
15	3111	4300	359	120	19480
16	3663	2711	309	455	20432
17	3363	2711	309	79	19840
18	2801	2811	212	1640	19830
19	4830	2487	294	1012	22173
20	4654	4139	346	169	22688
21	3420	2965	228	51	23143
22	3096	3129	426	28	22810

సిర్పూర్ నియోజకవర్గం

రౌండ్	బీఆర్ఎస్	కాంగ్రెస్	బీజేపీ	బీఎస్పీ	ఓవరాల్‌మెజార్టీ
01	2389	264	3513	1614	1124
02	2764	307	6018	755	4378
03	2309	207	2822	1872	4891
04	2705	308	3232	2723	5400
05	2434	290	3411	2590	6221
06	2412	208	1411	3421	5394
07	2331	181	1869	2973	4932
08	2490	500	1674	3383	4116
09	1553	502	1534	1471	4097
10	2776	371	3130	1754	4451
11	3327	561	2732	2552	3856
12	3217	962	2455	2524	3094
13	3106	568	3100	2705	3088
14	3469	397	4368	1842	3987
15	3145	399	2801	1755	3643
16	3399	455	2780	2310	3024
17	2809	171	3568	1784	3783
18	3974	374	2647	1936	2456
19	3183	263	2963	1650	2236
20	3057	604	3602	1102	2781
21	3151	466	3413	873	3088

రెబ్బెనలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవం


విజయోత్సవ సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు

రెబ్బెన: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. గోలేటి, రెబ్బెన, నంబాల, గంగాపూర్, కైరిగాం గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటూ కాంగ్రెస్‌కు అధికారం అప్పగించారన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్య స్థాపనకు కృషి చేస్తుందన్నారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలతో పాటు అన్ని వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో పార్టీ నాయకులు కిషన్‌గౌడ్, దుర్గం రవీందర్, పస్తం పోషం, జిల్లాల స్వామి, రమేశ్, పల్లాస్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్ పాల్గొన్నారు.


బోనమెత్తిన మహిళలు

ఘనంగా రావుల మల్లన్న బోనాలు

దహెగాం మండల కేంద్రంలో ఆదివారం జరిగిన రావుల మల్లన్న బోనాల జాతరకు భక్తులు భారీగా తరలివచ్చారు. జాతరకు కాగజ్‌నగర్, పెంచికల్‌పేట్, కౌటాల, బెజ్జూర్, కన్నెపల్లి తదితర మండలాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులు బోనాలు వండి మొక్కులు చెల్లించుకున్నారు. – దహెగాం


నైవేద్యం వండుతున్న మహిళలు


జాతరకు తరలివచ్చిన భక్తులు

'సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి పోరాడాలి'

శ్రీరాంపూర్: సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి పోరాడాలని సింగరేణి మజ్దూర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆరుముల్ల రాజు తెలిపారు. ఆదివారం శ్రీరాంపూర్‌లోని విశ్వశాంతి హైస్కూల్ మజ్దూర్ అసోసియేషన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మజ్దూర్లపై పనిభారం పెరుగుతుందన్నారు. గనుల వారి సమస్యలను ఎక్కడిక్కడ పరిష్కారం కోసం పోరాడాలన్నారు. అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లాలన్నారు. త్వరలోనే నూతన కమిటీలను ఎన్నుకోనున్నట్లు తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ నాయకులు సురేందర్, ముస్కె ఈశ్వర్, అన్వేశ్, వెంకటేశ్, మల్లారపు మహేందర్, ధన్‌రాజ్ పాల్గొన్నారు.